# ఆంధ్ర మాతా వ్రతం

**శ్రీ రాళ్ళబండి రామకోటీశ్వరరాజు**

"ఉషఃకాల చైతన్యస్వామి విశ్వ ప్రాంగణ ద్వార బంధానికి అరుణ రేఖల నంటిస్తున్నాడు." "ఆయన్ని చూచి అరవిందాలన్నీ పకపకా నవ్వుతున్నాయి." ఆ ఉషానాథుని అపహాస్యం చేయటం తుమ్మెద రాయుళ్ళకు నచ్చలేదు. నిద్ర మొగాల్తోనే వేగంగా పర్వెత్తివచ్చి, అరవింద కన్నెల గండయుగాలను కరిచేస్తామని, సింహగర్జనలు చేస్తున్నారు. ఈ దృశ్యం చూట్టానికి, అప్పుడే ఇల్లువదలి బయలుదేరిన బాతులజంట, నీళ్ళు అలసిపోతాయేమో అనుకొంటూ, కాళ్ళకు బాధ కలుగకుండా, తమ మందాకినీ గమనంతో ప్రయాణం చేస్తూ వస్తున్నాయి. అప్పటికే కొందరు కుసుమకన్నెల పరాభవించిన భృంగారావులు ఈ జంటనుజూచి, సిగ్గుపడి మరోచోటికి మెల్లగా ఏమీ తెలియనట్లు వెనుకకు చూడకనే వెళ్తున్నారు. అచ్చటచ్చట మత్స్యకాంతలు తళుక్కుమని మెరుస్తూ వీరికి స్వాగతమిచ్చి దాక్కొంటున్నాయి. తీరమునగల తుంగకాడలు వీరిని చెదరిస్తున్నట్లు వూగుతూ ఆనందాశ్రువులను రాల్చుతున్నాయి. అచ్చటచ్చట బకస్వాములు సంతతధ్యాన సముద్రములో మునిగియున్నట్లు నటిస్తూ కొత్త పెండ్లికూతురుచూపులు చూస్తున్నారు. గర్భాలయంలో నంబిగారి మంత్రోచ్చారణవలె మండూకేశ్వరులు గుంపులు గుంపులుగాజేరి పనస వల్లించుకొంటున్నారు. ఈ నాటకాన్ని చూస్తూ కట్టపైనున్న మఱ్ఱిచెట్లు రెండూ తెగ నవ్వుకొంటున్నాయి - అప్పుడే వేకువ దైనందిన కృత్యాలు నిర్వహించుకొని, కుంభకోణం బిందెల చంకల నిడుకొని, వయ్యారపు మందమరాళ నృత్యగమనంతో చెరువు మీదకు దాడి వెడలారు - ప్రాత కోడళ్లూ, క్రొత్త అత్తగార్లూ!' - "స్వామివారి పనైందేమో తన ప్రయాణాన్ని సాగించి సంతోషంతో బయలుదేరారు. మట్టి బుర్రల్ని మరమ్మతుచేసే ప్రచారకులరీతి, బిందెలపై ఇసుకేసి కాంతి వచ్చేదాకా తోమేస్తున్నారు కథానాయికలు - పనితోనే సంభాషణలు సాగుతున్నయ్ ఆ తటాక రంగంపై.

"భ్రమరాంబగారి జానకి ఇంకా రాలేదేం! బామ్మగారూ!?"

"ఏమోనమ్మ! ఆమె ఇంక మేలుకుందంటావా?"

"ఏమైనమ్మ! ప్రతిరోజూ ఆలస్యంగానే వస్తుంటుంది. - ఏంపనో! ఏమో!

పదిమంది పిల్లల తల్లికైనా తీర్తుంది గాని, ఆమెగారికి మాత్రం తీరుబడుండదు."

"ఆఁ...చదువుకొన్న రాణీగార్లందరింతే!"...అని ఒక వృద్ధగొంతుక వినిపించింది.

"ఎంత చదువుకొంటే మాత్రం యింత సోమరితనమా? మరీను!"...అన్నది ఒక పాతకోడలు-

"అసలు మీకేం తెలుసు? ఆ సంసారాన్నంతా అప్పుడే బుట్టలో పెట్టేసింది అమ్మగారు?" అన్నారు ఒక కొత్త అత్తగారు.

"పని తీరితేసరి! ఒకటే పుస్తకాలు - ఒకటే చదువు!" అనేసింది ఒక వితంతు యువతి—

"రోజుకు డజను సార్లైనా తల దువ్వేస్తుంది!" అన్నదొక పతివ్రతాలలామ.

"అదిగో! దయచేస్తూంది దొరసాని గారు! అన్నదొక వుబుసుపోని నడిముత్తైదువ - సినిమా ప్రారంభించేసరికి ప్రేక్షకుల తలలన్నీ తెరవైపు తిరిగినట్లుగా, - కథానాయికల తలలన్నీ వెనక్కు చూశాయి - బిందె చేత్తో పుచ్చుకొని, మంద మరాళ గమనంతో వస్తుంది జానకి - ఆమెపాదములు సమీపించిన కొలది, ప్రేక్షకుల దృష్టులు మారిపోతున్నాయి. మూతులు తిరుగుతున్నాయి. చేతివ్రేళ్లు వాటంతటవే బుగ్గలను నొక్కేస్తున్నాయి - కళ్లలోని నల్లపాపలు మౌన సంభాషణల సాగిస్తున్నాయి. కొందరి పనులు వేగంగా సాగిపోతున్నాయి. జానకి సమీపించి ఇంత ఇసుకతీసికొని తన దైనందిన కృత్యాన్ని మెల్లగా సాగించింది.

అసెంబ్లీ భవనంలోని ప్రతినిధులకు, విచర్చనీయాంశం ముందు బయటికి తీయాలా? అని ఆలోచిస్తున్నట్లు, అందరి తలకాయల్లో, ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయి. - "ఎవరు ముందు ప్రసారం ప్రారంభం చేస్తారో? - అని ఒకరి దృష్టులు మరొకరి దృష్టులతో పోట్లాడుతున్నాయి- చివరి కెలాగైతేనేం! నాటకం ప్రారంభించింది. క్రొత్తత్తగారైన గౌరమ్మగారు.

"ఏవమ్మా! జానకీ! ఇంతాలస్యమైందేం?"

"వొంట్లో బాగా లేదేవోఁ...!"అన్నది శేషమ్మగారు.

"పెందలాడి మెలకువ రాలేదేవోఁ"! అన్నారు గంగమ్మగారు.

"పనితీరలేదేమో...! అన్నది మంగమ్మగారు.

"అన్నిమాటలూ మీరే నంరా! ఆమెను చెప్పనీయండి?" అన్నది పండుముత్తైదువ వెంకమ్మగారు.

"చెప్పనీయక మేమేం అడ్డువొచ్చాం?" ...అన్నది వితంతు యువతి రంగమ్మ.

"ఓ యబ్బ! మీదంతా మరీ బూటకమే...! చెప్పనీయండామెను!" అన్నది గౌరమ్మగారు - జానకి ముఖం వెలవెల బోతోంది - తన కాలస్యమైతే వీరందరికేం - అని మనస్సులో అనుకొని, జవాబు చెప్పడం తన విధ్యుక్త ధర్మం గనుక-"ఇవాళ కొంచం ఆలస్యం ఐందండీ" అన్నది.


"ఇవ్వాళేం! రోజూ ఆలస్యంగానే వస్తున్నావుగా!"అన్నది జడ్జిమెంటు చేస్తూ గౌరమ్మ.

"ఆఁ...ఇంట్లో పని తెమలట్లేదండీ!"

"ఏంఁ...? మీ అత్తగారు ఏ పనీ చేయరా?"

"ఎందుకు చేయరు! - ప్రొద్దున్నే మా వారికి కాఫీ పెట్టాలి; వారిని ముస్తాబుచేసి, స్కూలుకు పంపేసరికి ఆలస్యమౌతుందండి."

"ఇదంతా విడ్డూరంగాని, మనం మాత్రం ఏమంత ఎండెక్కి కాఫీ త్రాగుతున్నాం, గౌరమ్మత్తా!" అన్నది శేషమ్మగారు.



"త్రాగడం లేదంటున్నానా! మా వారికి అరున్నరకే అవ్వాలి, ఏడింటికే వారి స్కూలు, అందుకని పొరిపసే సరిపోతుంది యివ్వాళదాక."

"ఆఁ... ఎవరెవరి తాహతునిబట్టి వాళ్లు కుని నెగ్గించుకొంటుంటారు - అని బిందె మోకాలిపై కెత్తుకొని, "కొత్త బిందెత్తమ్మా జానకీ?" - అన్నది వెంకమ్మగారు - జానకి చేతులు కడుక్కొన్నీ, బిందెత్తింది - అసలే వెంకమ్మగారు అజానుబాహురాలు. జానకి మామూలు మానవాంగన - బిందెత్తడంలో బిందెలోని నీటికికూడా జానకిపై కక్షేమో! కొంచెం వొలికి వెంకమ్మగారి భుజాన్ని వడ్డై.

"ఇదేం వయ్యారమమ్మాయ్? బిందెత్తడంలోనూ నాజూకేనా?", అన్నది గౌరమ్మగారు.

"వాళ్ళూరునుంచి నేర్చుకొచ్చిందిలే!" అన్నది శేషమ్మగారు.

"ఏ సినిమాలో చూసి నేర్చుకొచ్చావమ్మా!" అన్నది వితంతు రంగమ్మ.

"ఇంకొంచమైతే బిందె జారిపడేదే!" అన్నది నడిగారు ముత్తైదువ.

"పడితే ఆమెకేం?...అసలు బిందెత్తమనడం మనదే తప్పు - మంగమ్మగారి అభిప్రాయం.

"ఓ...య్! మీయన్ని వైనాలుగాని, కొంచం నీళ్ళు చిలికి మీదపడితే ముక్కు ములుస్తానర్రా!" అని ప్రయాణమైంది పండుముత్తైదువ వెంకమ్మగారు.

మళ్లీ ఒక్కసారి మూకాభినయం ప్రారంభమైంది. మూతివిరుపులు, రోషంగా బిందెలు కడిగేస్తుంటే గాజుల గలగలలు, - నేత్రసంభాషణలు - బిందెలు నీళ్లు త్రాగుతుంటే వినిపించే జలతరంగిణీ ధ్వని- నేత్రానందం, కర్ణానందంగా జరిగిపోతున్నాయి - జానకి మాత్రం మామూలుగా తనకు తగిన బిందెను నింపేసి, "వస్తానండీ!" అని మెల్లగా బయలుదేరింది - జానకి నడకలు ముందుకు సాగినకొద్దీ కథానాయికల అభినయం హెచ్చౌతోంది. చేతులు త్రిప్పడం, తలలాడించడం, జానకి నడకను అనుకరించిచూపడం, జరుగుతున్నాయి. జానకి మొదట కథానాయికలకు కనుపించిన ప్రదేశం చేరి... మెల్లగా నడుస్తోంది.

"చూశావులే ఆనాజూకు నడక" - అన్నది గౌరమ్మగారు.

"ఆ వొయ్యారం! ఆ కులుకు,! ఆ జడ! అవన్నీ సినిమాలో చేరే బోగంవాళ్ళగ్గాని, మనసంసార్లకెందుకు?" అని ఏకరువు పెట్టింది శేషమ్మగారు.

"అదేందో! నడుస్తూ [illegible] చెం

# ఆంధ్రమాతా వ్రతం

గన్నాపై కెగట్టుదు మరీను”! అన్నది నడిగారు ముత్తైదువ.

“ఆ...! అమ్మగారి కాళ్లకు బందాలు పడితేగాని, ఆ నాజూకు అణగదు.” అన్నది వితంతువు.

“అందరితో కలసివస్తే నామోషీ కాబోల్ను దొరసానికి!” అన్నది గౌరమ్మ-

“మనకంటే ఆలస్యంగావచ్చి, ముందెళ్తోంది చూశారూ! దాని చాకాయితనం!” అన్నది శేషమ్మ-

“మనమేనా తక్కువతిన్నది! ఎలాముందెళ్తుందో పోదాం పదండి!” వితంతు ఉవాచ - బిందెలు ఒక్కొక్కటిగా పైకి లేచాయి - ఒక చేయి బిందెకు, మరో చేయి

భార్య:- ఏమండీ, దణ్ణెం మీద వున్న యీ సిల్కుచీర కట్టుకురానా, బీచికి?

భర్త:- దణ్ణెం మీదవున్న చీర తియ్యట మెందుకే? (నెమ్మదిగా)...కాకపోయినా —ఆచీర అక్కడ వుంటేనే బాగుంటుంది.

నడుముకు కట్టి, బృందావనంలోని గోపికలల్లే చక చక సాగిపోతున్నారు. సూర్య భగవాన్ ఇంకా కొంచెం ముందుకు వచ్చి వీరినిచూచి నవ్వుతున్నాడు. బిందెలన్నీ ఒక్కొక్కటి జానకిని ఓరచూపులు చూస్తూ, ఒంటెల అంగలంత అడుగులేస్తూ జానకిని దాటిపోయాయి. జానకికి అంతా అయోమయంగావుంది. “అనవసరంగా వీరందరికీ నామై కక్షెందుకు?” అని మనస్సులో అనుకొంటూ నడుస్తోంది. దారిలోని రాతిక్కూడా జానకంటే ద్వేషమే కాబోలు! ఒక వుబుసుపోని, రాయి జానకి కాలిని కరిచింది. “ఢన్” మని బిందె పడిపోయింది. ముందు పోయిన బిందెలన్నీ, వెనక్కు తిరిగి ఫక్కున నవ్వాయి - ఏదెట్లున్నా గౌరమ్మగారు మాత్రం గబుక్కున బిందె దించుకొని, పరుగెత్తుకొచ్చి, “దెబ్బతగిలిందమ్మా! అని లేవనెత్తింది-

“లేదండీ!...రాయి తగిలిందంతే!...

“అయ్యో! బిందకు పెద్ద చొట్టే పోయిందే! - బంగారంవంటి బిందె -” గౌరమ్మగారి సానుభూతి.

“ఆc...అంత నాజూగ్గా నడిస్తే బిందె పోతుంది; నడుముల నొప్పులు పోతాయి - శేషమ్మగారి పరామర్శ.

“అంత అలవాటు లేకపోతే నాకర్ని పెట్టుకోకూడదు.” మంగమ్మగారి మర్యాదే.

“మీదంతా విడ్డూరంగాని, కుచ్చెళ్లెగట్టక నడిస్తే ఎందుకు పడరూ!” వితంతుగారి విమర్శ.

“ఆc...ఈచదువుకున్నోళ్లంతా యింతే- ఒక్కపనీ రాదు - ఏపని చేయబోయినా యింతే” - నడిగారు ముత్తైదువ సమ్మతాభావం.

మళ్ళీ బిందెలు సాగిపోతున్నాయి. యీసారి పకపకలు - కిలకిలలు - పాదఘట్టన ధ్వని, అన్నీ జానకి హృదయానికి సూదుల్లా గుచ్చుకొంటున్నాయి. పరాభవ శోకానలం మనస్సును మాడ్చేస్తోంది-



S. 204-50 TL

రెండు అశ్రుబిందువులు వాటంతటవే చెక్కిళ్ళ క్రిందకు జారివచ్చాయి-నీరజా, నిర్నిమేష నేత్రాల్లో బిందెను పుచ్చుకొని, వెనక్కు తిరిగి మరో బిందెడు తీసికొని ఇల్లుచేరింది-భ్రమరాంబగారు చాలా ఆత్రతతో బిందె ముఖం చూచి,

"అదేం దమ్మాయీ !"

క్రిందపడ్డా నత్తయ్యా!"

"దెబ్బ తగల్లేదు గదా!"

"లేదులెండి!" అని ఇంట్లో కెళ్లింది గాని, కాలి మణికట్టు బెణికిందని బిందె దించాకగాని, గ్రహించలేకపోయింది.

*　　　*　　　*

"స్వామీజీ పదిమెట్లన్నర ఎక్కారు." గడియారాల్లో చిన్నముళ్ళు పదికేసి, పెద్ద ముళ్ళు ఆరుకేసి చూస్తున్నాయి. వూళ్లో పశువులన్నీ చెంగనా లెత్తుకొంటూ క్షేత్రాల వైపుకు పరుగెత్తుతున్నాయి. వీధిలోని ధూమ్రం పొగమంచులా లేచి సుళ్ళు తిరుగుతోంది. పశువుల పేడకోసం అమ్మలక్కలు విరుగబ్రోక్కుకుంటున్నారు. ఎలిమెంటరీ స్కూలు పిల్లలు సంచులు భుజాలపై వేసికొని వల త్రెంచుక బయటపడ్డ లేడిపిల్లల్లా వెనక్కు చూడకుండా పర్వెత్తి వస్తున్నారు. "కరుణాకరరావు పిల్లకాయల్తో బుర్ర బద్దలుకొట్టుకొని, చెమటలు గ్రమ్మిన ముఖంతో నీరసున్నం చేతులతో అలసి సొలసి వచ్చాడు. పాదప్రక్షాళన మొనరించి, పడకకుర్చీపై ఆశీనుడయ్యాడు. తల్లి భ్రమరాంబ పాతిగుడ్డలకు ప్రాణం పోస్తోంది. శ్రీమతి కింకా తన యజ్ఞశాలలోని "పాక యజ్ఞం" పూర్తిగానట్టుందని, గత వారపత్రిక తిరగేస్తున్నాడు - గడియారంలోని పెద్దముల్లు తిన్నగా 12 దగ్గర కెళ్ళింది - టంగ్ - టంగ్. టంగ్. పదకొండుసార్లు గడియారం మ్రోగింది.

"వడ్డించానులెండి?" శ్రీమతిగారి ఆజ్ఞ; లేచాడు. కాని శ్రీమతిముఖం పరాభవరోషాగ్నిచే సెగలు గ్రక్కుతోంది. కంఠంలో అదోరకమైన జీరను కనిపెట్టాడు. ఏదో విప్లవం లేచిందనుకొన్నాడు. బహుశా అత్తాకోడళ్లరభసేమోనని అనుమానించాడు. అపరాధపరిశోధకుడికి మల్లే అన్నీ కనిపెడుతున్నాడు. దేవి కాలిమణికట్టు బంధింపబడి వుంది. ఎదురుగా బిందె ముఖం ఏడుస్తోంది. అనుమానం కొంతవరకు పటాపంచలైంది. భోంచేస్తూ శ్రీమతి ముఖకవళికలను కొత్తపెండ్లికొడుకు కనిపెట్టినట్లు కనిపెడుతున్నాడు. కలువ పూవుల్లాంటి ఆమెకళ్ళనుండి, బిందువులు ముత్యాల్లా జారి ఆమెకటిద్వయాన్ని స్పర్శిస్తున్నాయి. పెదవులు వణకుతున్నాయి. ముఖం అర్ధగ్రహణ చంద్రుని జ్ఞప్తికి తెస్తోంది. ఆమె నాశికాగ్రం ఎర్రబడింది. మధ్య మధ్య, ఉష్ణ నిశ్వాసములు బయటికివస్తున్నాయి. బాధపడే మనస్సుతో, అసంతృప్తిగా భోంచేసి, గదిలోని మంచంపైకి చేరాడు. అతని భావనా ప్రపంచంలో, అల్లకల్లోలంగా అనేకమైన వూహాలు పరువు లెత్తుతున్నాయి. పావుగంటలో తాంబూలపాత్రతో శ్రీమతి ప్రత్యక్షం—త్వరగా లేచి చేయిపట్టుకొని మంచంపై కూర్చొబెట్టాడు- "ఏం జరిగింది జానకీ ?" - జానకి పొంగివచ్చే దుఃఖాన్ని దిగమ్రింగుతూంది. కాని నయనాంచలముల నుండి అశ్రుధారోదకము ఎక్కువగా ఖర్చౌతోంది - ఆగలేక పోయాడు-"చెప్పు! నీకేం బాధకలిగిందో ! నే నుండగా నీకు భయమెందుకు?" జవాబు లేదు....."క్రింద పడ్డందుకేనా నీకీ ఏడుపు. ఛీ ఛీ. క్రింద పడితే ఏడుస్తారా ! ఏదో కాలు జారి పడుంటావ్ ? ఇంతమాత్రానికేనా ?—జానకి తలకాయ త్రిప్పింది.

"మరెందుకీ విచారం ?" మా అమ్మేమైనా అన్నదా?" మళ్లీ తలకాయత్రిప్పింది.

"మరేంటో చెప్పు ? నే తీరుస్తా గా?" జవాబులేదు. "మీవూరెళ్తావా"? తలకాయ త్రిప్పింది-"అబ్బ విసిగించకు! చెప్పకపోతే నామీద ఒట్టు? - జానకి వణికే కంఠంతో దుఃఖాన్ని దిగమ్రింగుతూ, క్లుప్తంగా చెప్పేసింది.

"ఓశ్...దీనికేనా ! ఇంత రభస. నేనేందో కొంపమునిగిందనుకొన్నాను."

"ఈపరాభవానికి ప్రతీకారం చేయాలి?" అన్నది దుఃఖరోషపూరితమైన ధ్వనిలో-

"చూడు జానకీ ! ఇది బస్తీ - పల్లెగాని గ్రామం. ఇక్కడుండేవాళ్లందరు చదువులు వచ్చిరానివాళ్ళు - వీళ్ళందరి తలకాయలు మార్చాలంటే మన సాహిత్యాలే మీ అక్కరకు రావు. వీళ్ళ కొక్క వలసింది మంత్రాంగం—అయినా మనం వీళ్ళతో విరోధం పెట్టుకోకూడదు - విరోధం పెట్టుకొంటే నూరు కాకుల్లో ఒక కోకిల బ్రతుకే—చూడు! కొద్ది రోజుల్లో వీళ్ళ తలకాయ లెలా త్రిప్పుతానో!"

"ఎలా త్రిప్పుతారేంటి?"

"ఎలానో! ఎల్లుండి జీతా లొస్తాయి—చూస్తావుగా!"

"వూహూ - చెప్పాల్సిందే!"

"పిచ్చిదానా ! చూడు !" చెవిలో చెప్పాడు.

"అమ్మాయీ! జానకీ!" అంటూ భ్రమరాంబ గదిలోకి వచ్చింది. జానకి సిగ్గుతో లేచింది-"పక్కింటి బామ్మగారు వచ్చింది. ఆ మొల్లరామాయణంలో మిగిలినది చదువుదువుగాని రా-మ్మా!" అని వెళ్ళిపోయింది.

"వస్తున్నా పదం డత్తయ్యా!" అని ఆమె వెనుకనే సంతోషంతో వెళ్ళింది-

కరుణాకరరావు మాగన్నుగా నిద్రపోతుంటే - బయట వరండాలో నుంచి "అప్పుడు అశోకవృక్షముపైనున్న ఆంజనేయుండు సీతతో నిట్లనియె - వున్నాడు






## ★ ఆంధ్రమాతావ్రతం ★

తెన్న రాఘవుడున్నాడిదె......" అని విని పిస్తుంటే హాయిగా నిద్రపోయాడు.

ఈ కథాంశం జరిగిన మూడో రోజు మధ్యాహ్నం కథానాయికలు గౌరమ్మగారి వరండాలో సభజేశారు. సూర్యుడు కోపా వేశంతో చూస్తున్నాడు. చెట్లలోనుండి ఒక్క పిట్టైనా బయటికి రావడంలేదు. మహిళామండలిలో నున్న స్థూలకాయ


# 15 సంవత్సరములకు లోనైన పిల్లలను మలేరియా అతి తీవ్రముగా సోకును.

మలేరియా మన జాతిని నిరంతరము భయ జ్వాలలతో ముంచి తేల్చుచున్నదను విషయము పై కనిన భయంకర నిరూపణయందే ప్రతిబింబించుచున్నది.

భావి కాల ప్రజాసంపదకనువగు బుద్ధి ఆరోగ్య వికాసములకు పునాదు లేర్పరు పతాపత్ర్యపడు యీ వయసులో, మలేరియా యెదుగు పిల్లల, దేహ, బుద్ధిబల తత్వముల కృంగ దీయుచున్నది.

మలేరియా మారినుండి రక్షింప గల అవకాశముల పిల్లల కందివ్వకున్న వారి భవిష్యత్తును, కుటుంబ శోభనే గాక మన దేశ సౌభాగ్యతను కూడ నిర్లక్ష్య పరచినట్లగును.

'పాలుడ్రిన్' తో మీ పిల్లలను రక్షించు కొమ్మని మా హెచ్చరిక. ఆ రక్షను మీరు కూడ పొందవలెనని మిమ్ము కూడ హెచ్చరించుచున్నారము. 'పాలుడ్రిన్' ను పసి పిల్లలు, నిండు గర్భిణులు సక్రమముగా నిరపాయముగ సేవించ వచ్చును. మోతాదుల వివరములు క్రింద తెలుప బడియున్నది.

మలేరియా రోగకారణమైన దోమ ఒక కాటుతో మలేరియా క్రిములను నీ రక్తములో ప్రవేశపెట్టును. యెప్పుడును యేటవాలుగా మూగు ఆ దోమను నీవు సులభముగా గుర్తింప గలవు. వీటి అభివృద్ధి కాధారమైన నీటి నిలువలు ఇండ్ల పరిసరాలలో వుంచకుండిన మలేరియా బారి నుండి తప్పుకోగలరు. విదురించునపుడు దోమతెరను వాడుడు. దోమలను చంపుటకు 'గమెక్సెన్' క్రిమి కీటక సంహారిణిని మీ గృహములయందు చల్లియుంచుడు



### యీ అపాయకర చిహ్నములను గమనింపుడు:

మొదట చలిచే వణికించును, జ్వరము తగిలి చెమటలు పోయును. దేహమంతట నొప్పులు, తీపులు పుట్టును. యీ సూచనలను అశ్రద్ధ చేయక తక్షణమే వైద్య సలహా తీసుకొనుము. అప్పుడు నీకు మలేరియా సోకయున్న 'పాలుడ్రిన్' సేవించిన కొద్ది రోజులలో నయమగు నవియు, యికముందు రాకుండుటకు, అది ఎట్లు తోడ్పడ గలదో కూడ వైద్యుడు నీకు తెలియ పరచును. స్వచ్ఛమైన 'పాలుడ్రిన్' వుల్లిపొర కాగితములలో ఆరోగ్య విధానముగా సీలుచేయబడినవే దొరుకును. మాత్ర ఒకటి ఒకణా మాత్రమే.

# 'పాలుడ్రిన్'

## మలేరియాను తరిమివేయును



సేవించు విధానము

చికిత్సకొరకు: పరిపక్వమగలవారు, 12 యేండ్లకు మించినవారు ఒక మాత్ర వాడవలెను. 6 నుండి 12 సంవత్సరములలోగల పిల్లలకు అర్ధ మాత్ర. 6 సంవత్సరముల వయస్సు మించని పిల్లలకు పావుమాత్ర చొప్పున ప్రతి దినము జ్వరము తగ్గువరకు యివ్వవలెను.

రక్షణార్థం: మోతాదు పై కనపరచినట్లే కాని వారమునకొకమారి నిర్ణీతమైన దినముననే సేవించుచుండవలెను.

'పాలుడ్రిన్' ను భోజనానంతరం సేవించి జలమునైనను, పాలనైనను ధారాళముగా త్రాగవలెనునది జ్ఞాపకముంచుకొనవలెను.



ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

ICP 77

రాణులు తాటాకు విసనకర్రలతో యుద్ధం చేస్తున్నారు. అన్ని చర్చనీయాంశాల్లో ముఖ్యమైన పాకశాస్త్ర చర్చనీయాంశం ప్రారంభమైంది—"మీదేం కూరమ్మా!... వడియాల పులుసు - పొట్లకాయ పచ్చడి... కొందరు వున్నవి, లేనివి కల్పి నోరూరేటట్లు మాట్లాడుతున్నారు. ఇంతలో పచ్చీస్ పట్టా పరుగెత్తొచ్చి - రౌండు టేబుల్ సమావేశంలా కూర్చున్నారు, థస్,... ట్రీమ్... చేదా... మూళ్లక్కాయ చచ్చు... నాళ్ళక్కాయపంట... ఇత్యాది నిర్వచనాల్తో, చాలా రసవంతమైన నాటకం జరుగుతోంది - మధ్యమధ్య పందాలు పడనివారు చేతివేళ్లు పెటపెటా విరుస్తున్నారు. గవ్వలు విసిరివేస్తున్నారు - లోలోన క్రుళ్ళిపోతున్నారు - "హుం......ఒక్క పందెం పడదాయ్?" అంటోం దొక సీమంతిని—

"నే పుట్టాక ఇంత వెధవాట ఎన్న డాడలేదమ్మా!" అన్న దొక గజకాయిని.

లేచి, చోటుమార్చి కూర్చుం దొక ముత్తైదువ - పందేలు పడేవారు లోలోన ఆనందంతో వుబ్బి తబ్బిబ్బై పోతున్నారు.

ఇంతలో జానకి కుంకుమకాయ తీసికొనివచ్చి, ముత్తైదువ లందరికీ బొట్టు పెట్టింది - "అమ్మా! మీరంతా చెప్పలేదనకుండా ఇంకో గంటకు దయయుంచి, మా యింటికి రావాలి?" "ఆంధ్ర మాతా వ్రతం" చేసికొంటున్నాను. తప్పక రావాలి !!" అని అందరకూ పేరు పేరున చెప్పి వెళ్ళింది - ఆమె వెళ్ళటంతో నే- గౌరమ్మగారు _

"ఏం వ్రతమే శేషమ్మా?"

"ఆంధ్ర మాతా వ్రతమట!"

"ఇదేం విడ్డూరమే! ఈమా టెప్పుడూ వినలేదే!"

"ఏమో! నడమంత్రపు కాలం! రోజో వేషం! రోజో వ్రతం!"

"ఏ-మోనమ్మ! ఇదివర కెప్పుడన్నా, శ్రావణ మంగళవారపు నోములు, శుక్రవార పూజ, గౌరిపూజ, గుమ్మడికాయల వ్రతం, వరలక్ష్మీ వ్రతం, ఇటువంటివన్నీ మూశాం, చేశాంగాని, ఈ మాయదారి వ్రత మేంటమ్మా!" అని వుపన్యాసం చెప్పింది గౌరమ్మ గారు.

"అవును - ఈ మాయదారి ఆడాళ్ళకు చదువు లొచ్చినప్పటినుండి, భక్తి - భయము ఏమీ లేవు - ఆంధ్రమాతా వ్రతమట-ఆంధ్ర మాతా వ్రతం - ఎవరమ్మా ఈమె?- అంతు తేలకుండా వుందే! ఈ దేవర పేరు? అన్నది నడిగారు ముత్తైదువ.

"అఁ... దేవర - దెయ్యం - యి దేదో నడమంత్రపు నోముగాని, దీనివల్ల పుణ్యము పురుషార్థము వుంటుందంటావా మంగ మొక్కడివా!" అన్నది శేషమ్మగారు.

"చూశావా! కొత్త ముత్తైదుగదా! ఆ కాళ్ళక్కడియాలు, మెట్టెలు తీసిచూడు - ఎలా మొగరాయుడిలా తిరుగుతుందో!" అన్నది తన భాగ్యాన్ని తలచుకొంటూ రంగమ్మ.

(55-వ పేజీ చూడండి)



# ★ ఆంధ్రమాతావ్రతం ★

(17-వ పేజీ తరువాయి)

"ఆఁ... లేనివాళ్ళు లేక ఏడుస్తుంటే - వున్నవాళ్ళకిదో మాయరోగం" అన్నది గౌరమ్మగారు.

"ఇటువంటోళ్లు ఇంకా పదిమంది వూళ్లో పోగైతే - ఆ వెధవ బస్తీ అలవాట్లన్నీ, మనోళ్ళకూడా వొచ్చినట్లే!" అన్నదొక గ్రామాభ్యుదయ పేరంటాలు-

"పదిమందిగావాలా! నలుగురుచాలు; కుండెడు తేనెను పాడుచేయడాన్కి ఎన్ని నీళ్ళు కావాలి? - అన్నది రంగమ్మ-

"అయినా! వెళ్లొద్దాం పదండి?"-అని బిల్లును ప్యాసుచేసింది గౌరమ్మగారు-

"నీకు పొద్దు పోవటల్లే! గౌరమ్మా! ఎందుకు ఆదరిద్రపు గొట్టింటికి?-" అన్నది శేషమ్మ-

"ఏమో! చెప్పింది - అదేందో కొంచం తెల్సుకొందేపాయె-"

"ఏంటి తెలుసుకొనేది?- నా శ్రాద్ధం?-"

"అదటువంటిదైతే మనకెందుకు? ఆ వ్రతమేంటో! ఆబడాయేంటో! మనం కూడా కొంచం చూస్తేసరి - బాగలేక పోతే ముఖాన్నే తియ్యనివి వాలుగ చీవాట్లు పెడదాం!"

"సరే; పోదాం పదండి!..." బొమ్మలన్నీ ఎవరిగూటికి అవి చేరాయి-

* * *

ఏడువారాల సొమ్ములతో, రూపాయిలంత కుంకుమబొట్టులతో - పక్కా రంగుచీరలు ధరించి, ఆంధ్రత్వం మూర్తిభవించిన, దేవతలవలె బయలుదేరారు కథానాయికలు- దారిలోనే ఒకరిచెవిలో మరొకరి గుసగుసలు - మూకాభినయం - కాళ్ళమెట్టియల ఘల్ ఘల్ ధ్వనితో, జానకి ఇల్లు చేరారు - ఇల్లు చిన్నదైనా ఆరోగ్యకరంగా వుంది. ఒక గోడప్రక్క నాలుకాళ్ళ పీటపై ఆంధ్రమాత పటం పెట్టివుంది. దానికి చుట్టు బంతిపూలదండలుచుట్టారు. జానకి అందరి కాళ్ళకు పసుపుబూసి, గంధం రాసింది. ఒక్కొక్కరికి వరుసగా బొట్లుపెట్టింది. కొందరు స్థూలకాయ పేరంటాళ్లు అపసోపాలు పడుతున్నారు. కొందరు చూపుల సంభాషణలు సాగిస్తున్నారు. "పురోహితుడేడమ్మా" గౌరమ్మగారి ప్రశ్న-

"ఈ వ్రతానికి పురోహితుడవసరం లేదండీ!"

"అయ్యో - నాబ్రతుకా! పురోహితుడులేని వ్రతమేంటమ్మా?"

"కథచదివి - మంగళహారతివ్వటమే - ఈ వ్రతసిద్ధాంతం!"

"అయితే కానివ్వమ్మ - త్వరగా వెళ్లాలి!"

"ఆఁ... ఇదిగో మొదలుపెడుతున్నానుగా!" ఒక బైండు పుస్తకం తెచ్చి, దానికింత గంధం, కుంకుమతో పూజచేసింది—తరువాత పుస్తకం తెరచి, గొంతు సవరించుకొని, చిల్కుద్యావదని పాట బాణీని మొదలెట్టింది—

* శ్రీకరమ్ముగ తెల్గు-చెలియ వినవమ్మా!
ప్రాకటమ్ముగ వీర-భామినుల గాథ
ముక్కోటి బిడ్డలకు-మోదమైనట్టి
పురిపంపు తల్లి ఈ-మన ఆంధ్రమాత
గోదావరీ కృష్ణలే-దేవి కెపుడు
మోదమ్ముతో కంఠ-హారమ్ములగును
మొల్లమ్మ, మల్లమ్మ-ముగుద నాగమ్మ!
మాంచాలి, రుద్రమ్మ-మరి బాలనాగు.
... ... ... ...
... ... ... ...

పాడుతోంటే, వింటూ పుర్రూత లూగుతున్నారు. రుద్రమ్మ కార్యాలు వికరువున వినిపిస్తోంటే, పండు ముత్తైదువుల కూడా పరవశం ఎక్కిపోతోంది - నాగమ్మ చాకచక్యం వింటున్న కొలది, ముక్కుల పై వేళ్లు వాటంతటవే నాట్యం చేస్తున్నాయి. మల్లమ్మ కవితా నైపుణ్యానికి ఆనందాశ్రువులు వాటంతటవే రాలిపోతున్నాయి. మల్లమ్మ పతిభక్తి వింటుంటే—సతీ, సావిత్రులు, జ్ఞప్తికొస్తున్నారు...... మొత్తం పాటొకగంట పట్టింది - చివరస్థాయి కొస్తుంది -

మంగళం జయ ఆంధ్ర-మాత జయమమ్మా!
మన్నించి మమ్ములను-మరి కేలవమ్మ!!

ఈ గంట కూడా ఆ ముత్తైదువలు, ఆంధ్రదేశమంతా తిరిగి తిరిగి, పతివ్రతలందరిని చూశారు - ఎలాగైతేనేం - పాటయ్యే సరికి మళ్లీ అందరు భావసామ్రాజ్యంనుండి బయటికొచ్చారు—

"ఎంత మంచికథమ్మ జానకీ! ఇవన్నీ నిజంగా జరిగాయంటావా?" గౌరమ్మగారి విమర్శన—

"అయ్యో! ఎంత మాటండీ! ఇవి జరిగి ఇంకా రెండుమూడొందలేండ్లైనా కాలేదు!

"అలాగా! ఏమో! మేము చదివామా! చచ్చామా! వంటింటి రాచ్చిప్పల్లా ఎప్పుడూ వసేంటో సంసారాలేంటో!

"అదేమిటి బామ్మగారూ! మన ఆంధ్రదేశంలో, ఎందరు వీరవనితలు పుట్టారు! ఎన్నెన్ని త్యాగాలు చేశారు! ఒక్కొక్క వీరవనితను గూర్చి చెప్పాలంటే - ఒక్కొక్క రాత్రి గడిపోతుంది - మన ఆంధ్రమాత చల్లని తల్లి - పూర్వంనుంచి, గొప్పగొప్ప కవులు, కవయిత్రులు, శిల్పకారులు, తత్వశాస్త్రజ్ఞులు, గానవిశారదులు, మొదలగు మహనీయుల కెందరినో కని, పోషించిన గొప్ప పేరంటాలు - మనందరం ఈనాటి వరకు ఆమె చల్లని చూపుల చలువపందిరి క్రిందే జీవిస్తున్నాం - అట్టి తల్లి పూజ చేస్తేనే - మనం పతితుల మయ్యేది... వుపన్యాసధోరణిలో మాట్లాడింది - అందరూ పరమానందంగా విన్నారు.

"ఏదీ! పేరంటాళ్లెవరైనా మంగళహారతి యివ్వండి - ఫలహారాలు పుచ్చుకొందాం" అన్నది జానకి.

అందరు ఒకరి మొహాలు ఒకరు చూసుకొని, నిర్విణ్ణులయ్యారు.

"ఆ కాస్తా నీనోటనే కానీయమ్మా" గౌరమ్మగారి ఆజ్ఞ.

తాంబూలంతో హారతి కర్పూరం వెలిగించింది - ఆమెకు తోడు మరో నల్గురు ఆ పళ్లేన్ని పట్టుకొన్నారు - జానకి తన శ్రావ్యకంఠంతో - "మాకొద్దీ జమీందార్ల పొందు" అన్న బాణీలో మొదలెట్టింది.

* మంగాళ హారాతి యిదిగో! ఓ...
అంధ్రాభాషా తల్లి, అఖిలాంధ్ర
భారాతి ॥మం॥

(1) మురాళ్యలపల్లకిలో ముద్దూగకూర్చుండి
మురిపముగ రాయాలతోను,
విజయనగరవీధు లందునాను
వేగమూరేగి దేశాలలోను
తెలుగూ వారికినీవు-వెలుగూ దెచ్చావమ్మ ॥మం॥

(2) కవితిక్కనాయింట కన్నెపడుచు
వరయ్యి -
కవిబ్రహ్మ యనిపించినావు
భక్తపోతన్నగారింటిలోను
పరువులెత్తి భాగవతమ్ములోను
భక్తిముక్తిగాంచి-ప్రఖ్యాతి కెక్కావమ్మ ॥మం॥

(3) హంపి,విజయానగర, అమరా
వతీలోన - అందాలు చిందింపజేసి,
వజ్రవైడూర్యముల తులదూగి
ఆంధ్రవాఙ్మయము పెంపొందజేసి,
దేశాభావల్లలా-తేజారిల్లావమ్మ...
మం...

(4) కృష్ణాగోదావారి, కుంకుమబొట్టూను
కూడురూగ కొంకటూను చెట్ల.
కన్యకుమారి గంధంబుబూయ
ఆంధ్రమహిళాలు హారాతులివ్వ.
పేరంటముకూ నీవు -
మాయింటకూ రమ్మ...మం...

"ఆ...హా! మంగళారతి ఎంత మధురంగా వుందమ్మా! గౌరమ్మగారి ప్రశంస-

"మరి చదువుకొన్నమ్మాయి లంటే ఏమనుకొన్నా? గౌరమ్మత్తా!" శేషమ్మగారి పొగడ్త-

"మనంకూడా ప్రతిరోజూ అన్ని విషయాలు జానకివద్ద తెలుసుకోవచ్చు"-మంగమ్మగారి బిల్లు ప్రవేశం-

"ఇటువంటివాళ్లు గ్రామానికిద్దరుంటే చాలు! గ్రామాలే బాగుపడతాయ్!" వడిగారు ముత్తైదువ అభిప్రాయం-

"చిన్నవయసైనా బుద్ధిమంతురాలు!" పండు ముత్తైదువ ఆశీస్సు-

కొబ్బరిముక్కల ఫలహారం తలాకొంచెం పంచుకొన్నారు. అందరూ ఆంధ్రమాత పటానికి నమస్కారాలు చేసి, అక్షతలు వేసి, కొబ్బరిముక్కల మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. కొందరుతిరుగుముఖంపట్టారు... "వస్తామమ్మా!" దయయుంచమ్మా!" ఒక్కొక్కరే వీడ్కోలు తీసికొంటున్నారు.

"నాదేముంది - ఆ జగజ్జననీ దయ..." అని సమాధానమిస్తోంది జానకి— కోడలు పొందుతున్న పొగడ్తలు వింటూ భ్రమరాంబగారు ఆనంద వార్ధిలో ఓలలాడుతున్నారు—ప్రసార సమాప్తి - ఎవరిదరిలో వారు గృహప్రవేశం అయ్యారు తర్వాత. కరుణాకరరావు లోపలగదిలోనుండి బయటికొచ్చి ఒక్క నవ్వు జానకిపై విసరి - తన పడకకుర్చీపై బైఠాయించాడు. వచ్చే నవ్వును ఆపుకొంటూ - పైటచెరగు నోటికి అడ్డంగా పెట్టేసి దగ్గరకొచ్చింది జానకి.

"ఎలావుంది మనమంత్రం?"

"మనదేముంది. అంతా ఆంధ్రమాత కరుణాకటాక్షం!—"

"అమ్మ! దొంగా!" అని బుగ్గపై చిటికేశాడు.

"వుండండీ! అంతా మోటుసరసం!—మరీను—"

"ఇంకేం ఇక రోజూ సందడే - సందడి- ఇక నేను జ్ఞాపకముంటానబ్బా!"

"మీరు మరీ-ను, అన్నీ వేళాకోళాలు—"

"వేళాకోళాలే గాని, చూశావా! స్త్రీ ప్రకృతెంత చిత్రమైందో!"

జానకి చిరునవ్వుతో వంటగదిలోకి వెళ్ళింది - తన పాకశాస్త్రం తిరగెయ్యడానికి—

కరుణాకరరావు 'రాదే చెలీ- నమ్మరాదే చెలీ-' అని ఈలపాట మొదలెట్టాడు.

★

★

[illegible] ★

(5-వ పేజీ తరువాయి)

కించెనాడు. ఒకనాడు చక్కని చిన్న గుల్ల కత్తిని షాపులో చీకటిపడినతర్వాత ఎవరూ చూడకుండా కొని తెచ్చుకొన్నాడు. దానిని ప్రయోగించి ఉపయోగించడం ఎలాగో తెలిసికొనుటకై ఏ మంగలినైనా అడిగితే అతని కులవృత్తి ఇతనికి కపటం విడిచి మనసు విప్పి నేర్పడని నిశ్చయించాడు. ఏదైనా గ్రంథంలో యీ సునిశితమైన విద్యను చదివి నేర్చుకోవాలంటే అట్టి గ్రంథం ఏదిన్నీ అతనికి లభించలేదు. అందువల్ల అన్యథా శరణంనాస్తియని, తనకుతానే స్వయంబోధకుడై అద్దం ముందరబెట్టుకొని గది తలుపులు బిగించి గడ్డానికి సబ్బురుద్ది ఆత్మక్షౌరం ఆరంభించాడు. ఒక అరగంట సేపు తంటాలుపడ్డాడు. కత్తి పట్టుకొనే వాటం తెలియాక, గడ్డంనిండా గాట్లుపడి అతి ఘోరంగా క్షతగాత్రుడైనాడు. ఇంతకూ గడ్డం ఒక చెంపమాత్రమే అకటావికటంగా కూరపనసకాయ చెక్కినట్లుగా కవ్యాపచ్చ క్షవరం చేసికొనడం అయింది. మహాభారతం రచింపబూనిన నన్నయభట్టు, అరణ్యపర్వంలోకి వచ్చిన తర్వాత మతి చెడి అరణ్యమధ్యంలోనే ఆగిపోయినట్లుగా "ఒక చెంప గనుపింప" అతని క్షవరం అర్ధాంతరన్యాసాలంకారంగా అంతటితో ముగిసింది.

ఇది మనవల్ల కాదు అని నిశ్చయించుకొని, ఒక తువ్వాలుగుడ్డ తలమీదనుండి మెడక్రిందుగా గడ్డంచుట్టూ గట్టిగాచుట్టి వీధిలోకి బయలుదేరి రావిచెట్టుక్రింద కూర్చుండిన మంగలి సమావేశంలో ఉన్న (పండిత మండలిలోఉన్న) ఒక మంగలిని, పిలుచుకొని యింటికి వెంటబెట్టుకొని వెళ్ళాడు. సుబ్బారావు అతనిముందర తన తల ముసుగు తువ్వాల తీసి మంగలి గిన్నెలో ఉదకం పూరించి, యీ విధంగా అన్నాడు. "ఎవడో చేతకాని మంగలి కుర్రవాడు వచ్చి నానా అవకతవకగా క్షవరం చేసి, గాట్లు పెట్టి గీట్లు పెట్టి చిత్రవధ చేశాడు నన్ను. అంతటితో నా ప్రాణం విసిగి వాడిని పంపివేసి నిన్ను పిలుచుకొనివచ్చాను. నీవైనా కొంచెంజాగ్రత్తగా యీఅపసవ్యఅపరకర్మనుఅపర సవ్యముగా కడతేర్చు" అన్నాడు. ఆ మాటలకు మంగలి వెంకటస్వామి ఆగ్రహావేశుడై అగ్గి నిప్పు అయినాడు. "ఎవడండీ ఆ మంగలి వెధవ? మీలాంటి పెద్ద మనుష్యులకు క్షవరం చేయడానికి చేతకాని వెధవకు చేతు లెట్లా వచ్చాయండి? వాడు మనిషి అంటారా? దున్నపోతు అంటారా? అన్నం తింటున్నాడా? గడ్డి తింటున్నాడా? వాడు అమ్మకు అబ్బకూ పుట్టిన వాడేనా? తెలియని గాడిద కొడుకులు తెలియనట్లుండాలి. మంచికత్తి ఒకటి కొనుక్కొగానే మంగలి అవుతాడండీ! కత్తి పట్టుకోలేని వెధవ లందరూ దేశంలో వెలిసినందువల్లనే మన దేశం మనకు క్షవగమైంది. అటువంటి భడవాలను మీరు చెప్పు దీసికొని పళ్లు రాలగొట్టవలసింది" అని బహు ప్రకారంబుల కుపండిత దూషణంబొనర్చి, ఇష్టదేవతా ప్రార్థనం బాచరించి, నా యొనర్పంబూనిన సవ్యాయుష్కర్మకాండ ప్రకారం చెట్టి దనిన,—అని చిరంజీవి సుబ్బారావుకు మంగలి వెంకటస్వామి భద్రముగా నిరుపద్రవంగా అసంపూర్ణ క్షౌరమును సంపూర్ణ మొనర్చి స్వామిని సంతోషింపజేసి తన 'సత్కార ద్రవ్యము' ను స్వీకరించి వెడలిపోయెను.

తెలిసియు తెలియని క్షురకర్మ అధ్వాన్నముగా అపభ్రంశముగా చేసినది సుబ్బారావే అని తెలియక పండిత వెంకటస్వామి అనేక దుర్భాషలాడియుండెను. అవియన్నియు సుబ్బారావును తిట్టిన తిట్లేయని సుబ్బారావు అన్వయించుకొన వలసియుంటుంది. ఏమైనప్పటికీ, దూషణభూషణ తిరస్కారంబులు శరీరమునకు గాని ఆత్మకు గావని తెలిసినవాడై ఆ పండితునిముందు తెలిసియు తెలియని నరుడైన సుబ్బారావు తలముసుగు చుట్టుకొని తిరిగాడు. అతడెన్ని విధముల దూషించినప్పటికీ, "మౌనమే విభూషణము మూఢమానవులకు" అనే సూత్రము ననుసరించాడు. అటువంటి సమయంలో మౌనము వహించడమే బుద్ధిమంతుని లక్షణం - ఆవిషయం గ్రహించి ఆ విధంగా ప్రవర్తించినందుకు అతడు యుక్తాయుక్త ప్రవర్తన తెలిసిన పండితుడని చెప్పవచ్చు.

"విభూషణం మౌన
మపండితానామ్"

"అపండితులైనవారికే మౌనము విభూషణం," అన్నాడు-కాని పండితుని యెదుట ఆరీతిగా మౌనము వహించి

"మూఢతాచ్ఛాదనంబు"

(తనమూఢత్వమునకు ముసుగు) కప్పుకొని ప్రవర్తించడంకూడా వివేకలక్షణమే గనుక, పండితునియెదుట మౌనం వహింపగలిగిన అపండితుడుకూడా కొంతవరకు పండితుడే. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras